సమర్పణ:-

విషయము:- నగరపాలక సంస్థ, ఖమ్మం, పారిశుధ్య విభాగము- నగరములోని కళ్యాణ మండపములు, హోటల్స్, రెస్టారెంట్స్, సినిమా థియటర్లు, షాపింగ్ కాంప్లెక్స్, పెద్దషోరూంలు, జూనియర్ కళాశాలల నుండి యూజర్ చార్జీలు వసూలు చేసుకుని వ్యర్థ పదార్థములను డంపింగ్ యార్డుకు ప్రైవేటు ట్రాక్టర్ల ద్వారా తరలించుటకు ప్రతిపాదించుచు ఆమోదమునకై సమర్పించుట గురించి.

******

ఖమ్మం నగరములో వాణిజ్య వ్యాపార సంస్థల నుండి వెలువడే వ్యర్థ పదార్థములను రోడ్లపై వేయకుండ నిషేదించి ఎప్పటికప్పుడు నగరపాలక సంస్థ వాహనముల ద్వారా తొలగించుట జరుగుచున్నది. ప్రస్తుత కార్యాలయ వాహనములు కొన్ని కాలాతీతమై రిపేర్లకు వచ్చి పనిచేయుట లేదు. కావున సదరు వాణిజ్య సంస్థల నుండి యూజరు చార్జీలు వసూలు చేసుకొని వ్యర్థములను డంపింగ్ యార్డుకు తరలించుటకు ప్రైవేటు వాహనదారులకు అప్పగించుటకు ప్రతిపాదించనైనది. శ్రీయుత జిల్లా కలెక్టర్ మరియు నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి వారి తీర్మానం నెం. 15 తేది 02-04-2013 ప్రకారం ఈ దిగువ తెలిపిన విధముగా యూజరు చార్జీలు ప్రతిపాదించి నిర్ణయించబడినవి.

| వరుస నెం. | వాణిజ్య సముదాయం పేరు. | యూజరు చార్జీలు పాతవి | యూజరు చార్జీలు కొత్తవి |
|---|---|---|---|
| 1 | కళ్యాణ మండపము | ఒకమ్యారేజ్ కి-రూ-500 | ఒకమ్యారేజ్ కి-రూ-1000 |
| 2 | హోటల్స్ | నెలకు-రూ-1000 | నెలకు-రూ-1000 |
| 3 | పెద్ద హోటల్ | నెలకు-రూ-1000 | నెలకు-రూ-2000 |
| 4 | రెస్టారెంట్స్ | నెలకు-రూ-1200 | నెలకు-రూ-1200 |
| 5 | సినిమా థియేటర్లు | నెలకు-రూ-500 | నెలకు-రూ-500 |
| 6 | షాపింగ్ కాంప్లెక్సులు | నెలకు-రూ-1000 | నెలకు-రూ-1000 |
| 7 | షాపింగ్ మాల్స్ | నెలకు-రూ-500 | నెలకు-రూ-2000 |
| 8 | పెద్దషోరూంలు | నెలకు-రూ-500 | నెలకు-రూ-500 |
| 9 | జూనియర్ కళాశాలలు | నెలకు-రూ-500 | నెలకు-రూ-300 |
| 10 | ప్రైవేట్ ఆసుపత్రి నెలకు(బయోమెడికల్ వ్యర్థములు కాని ఇతర వ్యర్థాలు తొలగింపు) | నెలకు-రూ-500 | నెలకు-రూ-300 |

పైన పేర్కొనబడిన వాణిజ్యసముదాయముల నుండి ప్రతి దినము వెలువడే వ్యర్థములను మూడు ప్రైవేటు ట్రాక్టర్ల ద్వారా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించుటకు ప్రతిపాదించనైనది.మరియు అట్టి ప్రైవేటు ట్రాక్టర్లను టెండరు పద్ధతిలో కేటాయించుటకు ప్రతిపాదించనైనది.

కావున (3) ప్రైవేటు ట్రాక్టర్లను టెండరు పద్ధతిలో ఉపయోగించుచు వారు పైన తెలిపిన వాణిజ్య సముదాయముల నుండి నిర్ణయించబడిన యూజర్ చార్జీలను ఒక సంవత్సరమువసూలు చేసుకొనుటకు హక్కులను యిచ్చుటకు అంశము కౌన్సిల్ ఆమోదమునకై తయారు చేసి సమర్పించనైనది.

కమీషనర్
నగరపాలక సంస్థ ఖమ్మం

మేయర్
నగరపాలక సంస్థ ఖమ్మం

నిజప్రతి